ప్రజాశక్తి

గురువారం 18 మే 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న దేవినేని ఉమామహేశ్వరరావు

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు
- ఘనంగా మినీ మహానాడు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

2024 ఎన్నికలో గెలుపే లక్ష్యంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక పాటిబండ్ల గోపాలస్వామి కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సినీ రంగంలో రారాజుగా ఎన్టీఆర్ నిలిచారన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో తెలుగు దేశం పార్టీని స్థాపించి 9 నెలల్లో అధికారాన్ని చేపట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజల కోసం కిలో రెండు రూపాయల బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్ళు, మహిళలకు ఆస్తిలో హక్కు వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బడుగు, బలహీనవర్గాల ▶ 2లో

సహజవనరుల దోపిడీ

- పర్చూరులో అధికార పార్టీ నేతల దందా
- నల్లమట్టి, ఇసుక యథేచ్ఛగా అక్రమ తరలింపు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్చూరు-కారంచేడు రోడ్డులోని వాగుకు రక్షణ కవచంగా ఉన్న కట్ట మట్టిని నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నేతలు అక్రమంగా తరలిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు. చినగంజాం-కడవకుదురు గ్రామాల మధ్య ఇసుక విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి.. ఆ చుట్టుపక్కల ఉన్న ఇసుకను అక్కడకు తరలించి అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నారు. పెదగంజాం వద్ద అధికార పార్టీ నేతల పేరుతో 50 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిలో చెట్లు తొలగించి.. దాని నుంచి ఇసుకను తరలించి సొమ్ము చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మండలాల వారీగా పరిశీలిస్తే.. పర్చూరు నియోజకవర్గంలో ఇసుక, నల్లమట్టి, గ్రావెల్‌ను అధికారం అండగా తరలిస్తూ పార్టీ నేతలు సొమ్ము చేసుకుంటూ సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారు.

కడవకుదురు వద్ద అధికార పార్టీ నేత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇసుక విక్రయ కేంద్రం

బాపట్ల జిల్లా, పర్చూరు నియోజకవర్గ పరిధిలో కారంచేడు నుంచి పర్చూరు వెళ్లే మార్గంలో గల వాగులో ఉన్న నల్ల మట్టి అక్రమంగా యథేశ్చగా తరలిపోతోంది. స్థానిక వైసిపి నేతలు మూడు ప్రొక్లయినర్లు, డజన్ల కొద్దీ ట్రాక్టర్లతో విలువైన నల్లమట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు, వాగుల్లో ఉన్న మట్టిని తరలించాలంటే ప్రభుత్వ అనుమతి అవసరం. రహదారుల అభివృద్ధి లేదా జగనన్న కాలనీలను మెరకలు చేయడం లాంటి ప్రజోపయోగపనులకు సదరు మట్టిని వాడాల్సి రవాణా చేయాల్సిఉంది. అదికూడా క్యూబిక్ మీటర్ లెక్కన ప్రభుత్వానికి నగదు చెల్లింపులు జరిపి సంబంధిత అధికారుల పర్యవేక్షణలో జరగాలి.కాని ఇదేవి లేకుండా భారీఎత్తున స్థానిక అధికార పార్టి నేతలు కొందరు తమ ఇష్టానుసారం మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఒక ప్రొక్లయినర్ వాగులో ఉన్న చిల్లచెట్లను తొలగిస్తుంటే మరో రెండు ప్రొక్లయినర్లు మట్టిని తవ్విని ట్రాక్టర్లకు ఎత్తుతున్నాయి.కారంచేడుకు చెందిన కొందరు వ్యక్తులు ఈ వాగులో మట్టి ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి సురేష్

ఎస్సి, ఎస్టిల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

మంత్రి సురేష్

వడదెబ్బతో తస్మాత్ జాగ్రత్త

- వృద్ధులు, గర్భిణులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలి
- ఎండలో తిరగకపోవటం మంచిది
- హెచ్చరిస్తున్న వైద్యనిపుణులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరిగిపోయింది. ఓ వైపు వేడి గాలులు, మరో వైపు వడదెబ్బ ప్రభావం విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు 41 నుంచి 46 డిగ్రీల సెల్సియస్ నమోదు కావటంతో ఎండలో తిరగవద్దని సూచిస్తున్నారు. ఎండల తీవ్రత నుంచి కాపాడుకోవటానికి మంచి నీళ్లు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ నీళ్లు, జ్యూస్‌లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. శీతలపానీయాలు జోలికిపోవద్దని, ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తు న్నారు.

వడదెబ్బ లక్షణాలు:

- తలనొప్పి
- తల తిరగటం
- తీవ్రమైన జ్వరం
- మత్తు నిద్ర
- కలవరింతలు
- ఫిట్స్

తీసుకోవలసిన జాగ్రత్తలు:

ఎండ తీవ్రంగా ఉన్నపుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు

- తెలుపు రంగు, పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి.
- తలకు టోపీ లేదా రుమాలు కట్టుకోవాలి.
- ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్ నీటిని తాగాలి.
- ఓరల్ రీహైడ్రేషన్ కలిగిన నీటిని తాగొచ్చు.
- మంచి నీరు ఎక్కువసార్లు తాగాలి.
- ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాస్ మంచి నీరు తాగాలి.
- ఎండ నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసం, కొబ్బరి నీళ్ల, చల్లని నీరు తాగాలి.

చేయకూడని పనులు..

- సూర్యకాంతిలో గొడుగు లేకుండా తిరగరాదు.
- వేసవిలో నలుపు, ముదురు రంగు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు.
- మధ్యాహ్నం తరువాత (ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో) ఆరు బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనులు చేయరాదు. ▶ 2లో

ఆదర్శమూర్తికి అశ్రునివాళి



ఆప్యాయతలో ఆదర్శనీయులు...
మానవత్వంలో మహనీయులు
దాతృత్వంలో ధర్మజులు..
సేవానిరతిలో సహదేవులు ..
మా ఉన్నతికి శ్రమించిన ప్రేమ మూర్తి..
అందరి శ్రేయస్సుకు
పాటుపడిన ఆదర్శమూర్తి...
మా తండ్రి గారు
కీ.శే. రావిపాటి మధుసూధనరావు గారి
మరణానికి చింతిస్తూ....
వారి పవిత్ర ఆత్మకు శాంతి
కలగాలని భగవంతుని ప్రార్ధిస్తూ..
అశ్రునయనాలతో...

కీ.శే. రావిపాటి మధుసూధన రావు గారు
శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు..
టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ..
కమల డెయిరీ వ్యవస్థాకులు , మాజీ వైస్ ఎంపిపి ..
చోడవరం - కొండెపి మండలం ప్రకాశం జిల్లా
జననం: 15-08-1964 మరణం: 04-05-2023

మీ.... కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు..

పెద్దకర్మ : 18-05-2023 గురువారం ఉదయం 10గంటలకు ప్రకాశం జిల్లా కొండెపి మండలం, చోడవరం గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయటమైనది....

సహజవనరుల దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

అనధికార విక్రయాలు చేస్తున్నారు. ఒక ట్రాక్టర్ మట్టి సుమారు రూ.1600కు విక్రయిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములను మెరక చేసేందుకు కోసం ఈ మట్టిని తరలించినట్లు చెబుతున్నారు. కారంచేడు నుంచి పర్చూరు మార్గంలోని ఈ వాగులో రోడ్డు వెంట ఉన్న మట్టిని కూడా తవ్వకాలు జరిపారు. గత కొద్దిరోజులుగా రోజూ వందలాది ట్రాక్టర్ల మట్టి తరలిపోతోంది. తాము డ్రైనేజీ అధికారుల నుంచి అనుమతులు పొందామని సదరు వ్యక్తులు చెబుతున్నారు. కానీ మట్టి తరలింపులో ఎలాంటి నిబంధనలూ పాటించడం లేదు. నీటి ప్రవాహం వల్ల వాగులో ఏర్పడిన మెరకలను మాత్రమే తొలగించి మట్టిని తవ్వాల్సి ఉంది. కానీ వాగులో రోడ్డు వెంట మట్టి కొట్టడంతో వర్షాకాలంలో తారు రోడ్డు జారిపోయే ప్రమాదం ఉంది. గతంలో ఇలాగే రోడ్డు వెంట ఉన్న మట్టిని తొలగించడంతో రోడ్డు కుంగింది. వాగులో ఉన్న మట్టిని తొలగించడం వల్ల వర్షాకాలంలో పంట పొలాలపైకి వరద ప్రవాహం వచ్చి ముంపు వస్తోంది. వాగులో ఏర్పడుతున్న లోతైన కుంటలతో పశువులు, ప్రజలకు ప్రాణనష్టం జరిగే పరిస్థితి ఉంది.

చినగంజాం, కడవకుదురు వద్ద అధికార పార్టీ నేత ఆధ్వర్యంలో ఇసుక విక్రయకేంద్రం ఏర్పాటుచేశారు. రాష్ట్రం మొత్తంగా జెపి సంస్థ ద్వారా ఇసుక విక్రయాలకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ సంస్థ పేరుతోనే కడవకుదురు వద్ద ఇసుక డంపు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ అనుమతి ఉన్న ఇసుక క్వారీల నుంచి ఇసుక తెచ్చి విక్రయించాల్సి ఉండగా చినగంజాం మండలంలో సముద్రతీర ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పేరు జేపీ సంస్థది. అయినా ఇసుక అమ్మకాలు మాత్రం స్థానికంగానే చేస్తున్నారు. చినగంజాం మండలంలో రీసర్వేలో భాగంగా అన్ని రకాల భూముల వివరాలు లభ్యమయ్యాయి. ఈ మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. చెట్లు, పుట్టలతో నిండి ఉన్న ఈ ప్రభుత్వ భూములను అధికార పార్టి నేతలు యంత్రాలతో బాగుచేస్తున్నారు. చెట్లు కొట్టి అమ్ముకుంటున్నారు. అక్కడ ఉన్న ఇసుకను అమ్మి సొమ్ము చేసుకునే ప్రయత్నాలు చేపట్టారు. పర్చూరు నియోజకవర్గ నేతకు చెప్పే తాము ఈ పనులు చేస్తున్నట్లు వారు బాహాటంగానే చెబుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారంలో ఉన్నప్పుడే సొమ్ము చేసుకోవాలన్నట్లు పర్చూరులో అధికారపార్టీ నేతలు దోపిడీ చర్యలకు పాల్పడుతున్నారు. పర్చూరు వైసిపిలోనే నెలకొన్న అంతర్గత పోరులో అధికారం అనుభవిస్తున్న వారికి ప్రత్యర్థులుగా ఉన్నవారు, ప్రతిపక్ష పార్టీల వారు జిల్లా కలెక్టర్‌కు, వైసిపి అధిష్టానానికి జరుగుతున్న అక్రమాల గురించి ఫిర్యాదులు చేశారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎంపిటిసి

నిబంధనలకు విరుద్ధంగా పర్చూరు–కారంచేడు రోడ్డులోని వాగుకు రక్షణ కవచంగా ఉన్న కట్ట మట్టిని నిబంధనలు విరుద్ధంగా కొందరు అక్రమంగా విక్రయిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారని కారంచేడు ఎంపిటిసి యార్లగడ్డ అక్కయ్య చౌదరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.. దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వస్తుందని, దీనిపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

భానుడి భగభగ

గుండ్లాపల్లిలో 46.7 డిగ్రీల ఉష్ణోగత

ప్రజాశక్తి -మద్దిపాడు

భానుడి భగభగలలో ప్రజలు విలవిలాడుతున్నారు. మండల పరిధిలోని గుండ్లాపల్లి గ్రామంలో బుధవారం 46,7 డిగ్రీలు, కురిచేడులో 46.6 డిగ్రీల ఉష్ణోగత నమోదైంది. కొనకన మిట్లలో 46.4 డిగ్రీల ఉష్ణోగత నమోదైంది. వేసవి తీవ్రతకు బయటకు రావాలంటే ప్రజలు హడలిపోతున్నారు. స్థానిక అరుంధతి నగర్ చెందిన పాటిబండ్ల మహాలక్ష్మమ్మ(95) వేడి తీవ్రత తాళలేక మృతిచెందింది. వడగాలుల నేపథ్యంలో ప్రజలు అత్యవసర సమయంలోనే ఇళ్లనుంచి బయటకు రావాలని లేకుంటే రావద్దని స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ డి. మానస తెలిపారు.

మాజీ ఉప సర్పంచి కాలేషా మృతి

ప్రజాశక్తి -శింగరాయకొండ

నివాళులర్పిస్తున్న వరికూటి

నివాళులర్పిస్తున్న డాక్టర్ మదాసి

శింగరాయకొండకు చెందిన మాజీ ఉప సర్పంచి షేక్ కాలేషా బుధవారం మృతి చెందాడు. కాలేషా ఇటీవ గుండె ఆపరేషన్ చేయించుకున్నాడు. గతరెండు రోజులుగా వీస్తున్న వడగాలులకు తాళలేక బుధవారం మతి చెందాడు. కాలేషా రెండుసార్లు వార్డు మెంబర్‌గా, ఒక సారి ఉప సర్పంచి ఉప సర్పంచిగా పనిచేశారు. కొంతకాలం ఇన్‌ఛార్జి సర్పంచిగా పనిచేశారు. వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు కాలేషా మతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్‌బాబు వెంట షేక్ సలీం బాషా, షేక్ పటేల్,షేక్ అబ్దుల్లా, షేక్ సంధాని ఉన్నారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య కాలేషా మతదేహాన్ని సందర్శించి నివాళులర్పిచారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. డాక్టర్ వెంకయ్య వెంట వైసిపి నాయకులు శీలం రాము, హనుమంతరావు తదితరులు ఉన్నారు. వైసిపి రాష్ట్ర నాయకుడు తాటిపర్తి చంద్రశేఖర్ కాలేషా మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాలేషా మృతదేహానికి నివాళులర్పించిన వారిలో షేక్ అల్లా భక్షు, సవలం, కోటేశ్వరరావు, జాన్ కిషోర్,దావులూరి ఆదామ్ తదితరులు ఉన్నారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని మద్దిరాలపాడులో పాలడగు వెంకట్రావు మెమోరియల్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల కార్క్ బాల్ ఆహ్వాన క్రికెట్ పోటీలు రెండో రోజూ బుధవారం హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను ముఖ్యఅతిథులు పర్వతరెడ్డి శ్రీనివాస్,మండవ లక్ష్మినారాయణ, తూమాటి నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా కారులు గెలుపు, ఓటములను సమాన్వంగా స్వీకరించాలన్నారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలి మ్యాచ్‌లో పేర్నమిట్ట ,తిరపతి జట్లు తలపడగా తిరుపతి జట్టు విజయం సాధించింది. ద్వితీయ మ్యాచ్‌లో ఇనమనమెళ్ళూరు, బాపట్ల జట్లు తలపడగా బాపట్ల జట్టు విజయం సాధించింది. మూడో మ్యాచ్‌లో కరణం స్వామి లెవన్స్ బెంగుళూరు, రాజీవ్ లెవన్స్ నెల్లూరు జట్లు తలపడ్డాయి. ఈ పోటీలో కరణం స్వామి లెవన్స్ బెంగుళూరు జట్టు విజయం సాధించింది. ఈ పోటీలను మద్దిరాలపాడు, మండలంలోని వివిధగ్రామాల క్రీడాభిమానులు ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు పాలడగు రాజీవ్, మౌనిక దంపతులు ,సందీప్, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

(మొదటిపేజీ తరువాయి)

అభ్యున్నతి ధ్యేయంగా రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాజెక్టులు చేపట్టి అన్ని ప్రాంతాలకు ప్రధానంగా రాయలసీమ ప్రజలకు నీళ్లు ఇచ్చారన్నారు. ఆయన ఆశయాల సాధనకు నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో దుర్మార్గ పాలన సాగుతుందని, టిడిపి నేతలపై అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి చేర్చారని, కేసుల మాఫీ కోసం సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. లక్షా 30 వేల కోట్ల మద్యం ప్రజలతో తాగించారని విమర్శించారు.

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుమూలల వ్యాప్తి చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. ఆయన స్ఫూర్తితో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అనేక అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్థలను నెలకొల్పి లక్షల మంది యువతకు ఉపాధి కల్పించారన్నారు. నేడు వైసిపి పాలనలో రాష్ట్రం అతలాకుతలమైందని, ఆర్థిక వనరులను, సహజ వనరులను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తే వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి తూట్లు పొడుస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్, వెనుకబడిన మార్కాపురంను ప్రత్యేక జిల్లాగా, దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, నిమ్జ్, ట్రిపుల్ ఐటి, ఒంగోలుకి శాశ్వత తాగునీటి పథకం వంటి కార్యక్రమాలు టిడిపి అధికారంలోకి వచ్చాక చేసి తీరుతామన్నారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ మాట్లాడుతూ అప్రజాస్వామిక పరిపాలనకు చరమ గీతం పాడాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, ముత్తుముల అశోక్ రెడ్డి, బిఎన్ విజయకుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు నియోజకవర్గ పార్టీ పరిశీలుకులు వినకొండ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. మినీ మహానాడు పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బతో తస్మాత్ జాగ్రత్త

(మొదటిపేజీ తరువాయి)

– ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్ధాలు, తేనె తీసుకొనకూడదు.
– శీతల పానీయాలు, మంచు ముక్కలు వంటివి తీసుకుంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యానికి గురవుతారు.

వడదెబ్బకు గురైతే..

– వడదెబ్బకు గురైన వ్యక్తిని నీడగా ఉన్న చల్లని ప్రాంతానికి చేర్చాలి.
– వ్యక్తి శరీరాన్ని తడి గుడ్డతో రుద్దుతూ ఉండాలి.
– ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరమంతా తుడవాలి.
– శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీస్ కంటే తక్కువ వచ్చే వరకు ఐస్ వాటర్ బట్టతో తుడుస్తూ ఉండాలి.
– ఫ్యాన్ కింద ఉంచాలి.
– వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు
– ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చేర్చటంలో ఆలస్యం చేయరాదు.
– సాధారణ స్థితికి రాకపోతే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.
– వైద్యుని ద్వారా ప్రాథమిక చికిత్స పొందాలి

పజలు అప్రమత్తంగా ఉండాలి

డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి

జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వేడి గాలులు, వడ దెబ్బతో మరింత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు ఉదయం 10 గంటల లోపు పనులు ముగించుకోవాలి. వృద్ధులు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారుల పట్ల మరింత జాగ్రత్త వహించాలి. మంచినీళ్లు, కొబ్బరి నీళ్ళు, ఓఆర్ఎస్, ద్రవ పదార్ధాలు ఎక్కువ తీసుకోవాలి. వడదెబ్బకు గురైతే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చి చికిత్సలు పొందాలి. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా ఎండలు, వడ దెబ్బ నుంచి కాపాడుకోవచ్చు.

కంభంలో వడదెబ్బకు వ్యక్తి మృతి

కంభం రూరల్ : వడదెబ్బకు ఓ వ్యక్తి మతిచెందిన ఘటన కంభం పట్టణంలోని వై,జంక్షన్ సమీపంలో జరిగింది. సుంకేసుల గ్రామ వాసి కొండేటి చిన్నగాలయ్య(50) కూలి పనుల నిమిత్తం కంభంకి వచ్చి కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అనారోగ్యంతో హాస్పిటల్‌కి వెళ్లి వస్తుండగా.. వడదెబ్బతో మృతిచెందాడు.

మద్దిపాడు: స్థానిక అరుంధతి నగర్ చెందిన పాటిబండ్ల మహాలక్ష్మమ్మ(95) వడదెబ్బతో బుధవారం మృతిచెందింది.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

క్రీడలతో ఐక్యత : ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

క్రీడలతో ఐక్యత పెంపొందుతుందని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలను పురష్కరించుకొని గురువాజిపేట తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడూతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఉగ్ర నరసింహారెడ్డి కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి ,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE

DISPUTE NO-89/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, MARKAPURAM Branch, Rep.by its (Foreman) .... DISPUTANT

Vs

1.Angam Naga Mahesh S/o Nagendra Rao, aged about 35 years, H.No: 10-647-C, Vijaya talkies Road, Markapur Town,Prakasam (Dt)Cell No: 9959460994.
2.Guntaka Srinivasa Reddy S/o Chenna Reddy, aged about 44 years, H.No: 1-37, College Road, Opp- Sravani Haspital, Markapur, Prakasam (Dt).

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 1,01,984-00 /- with subsequent interest and costs and the matter stands posted to at 03-06-2023 TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits, Ongole. At 10:30 A.M. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

పబ్లిక్ నోటీస్

ప్రకాశం జిల్లా, కనిగిరి గ్రామం మరియు నగర పంచాయతీ, డోరు నెం.4/91/2 కాపురస్తులు షేక్ ఖాజా మొహియుద్దిన్ మాకు ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు కనిగిరి **సర్వే నెం.515 లోని 83.61చ॥గ॥ల** విస్తీర్ణములోగల భూమికి నిజమైన యజయాని మరియు హక్కుదారుడు.దీనికి హద్దులు, తూర్పు: రోడ్డు, దక్షిణం: సొంత గోడ మరియు షేక్ జిలాని యొక్క స్థలము, పడమర: రోడ్డు, ఉత్తరం: ఈ ఆస్థికి మరియు షేక్ నాయబ్ రసూల్ ఇంటికి మధ్యగల ఉమ్మడి గోడ, మరియు అతను ఈ ఆస్థిని కనిగిరి ఎస్ఆర్ఓలో రిజిష్టరు కాబడిన **విక్రయ దస్తావేజునెం.12765/ 2022** ద్వారా పొందియున్నారు. ఇంకా, అతను కనిగిరి ఎస్ఆర్ఓలో రిజిష్టరు కాబడిన **ఓరిజినల్ లింకు దస్తావేజు నెం.4362/2021-2022** లను పోగొట్టుకున్నారు. ఎంతగా వెతికినను ఈ రోజు వరకూ అవి కనబడలేదు. చివరిగా ఆయన కనిగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారు దస్తావేజులు దొరకలేదని సర్టిఫికెట్‌ను జారీచేయడం జరిగినది. ఇప్పుడు నా క్లయింటు **"ఎల్ఐసి హౌసింగ్ ఫినాన్స్ లిమిటెడ్"**, ఒంగోలు వారిని పైన తెలిపిన ఆస్థిని తనఖా వుంచి ఋణమును పొందుటకు కలిసియున్నారు. ఇందుమూలముగా యావన్మందికి ఈ నోటీసు ద్వారా నేను తెలియజేయునదేమయగా, ఎవరికైనను సదరు దస్తావేజులు దొరికినయేడల లేదా సదరు ఆస్థి గురించి గాని, హక్కులు గురించిగాని అభ్యంతరము ఉన్నయెడల లిఖితపూర్వకముగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించబడిన **15** దినములలోపు ఈ క్రింది సంతకందారుని సంప్రదించగలరు. లేని యెడల ఎవరికీ, ఎటువంటి అభ్యంతరములు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింటు దిగువ షెడ్యూలు ఆస్థిపై ఋణము తీసుకొనగలరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరములు మా క్లయింటును గాని, ఋణదాతను గాని బద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

స్థలం : ఒంగోలు
తేది: 17-05-2023

శ్రీ చల్లా వెంకటప్పారెడ్డి, న్యాయవాది,
24-1-19, పాత గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు, ఒంగోలు,
ప్రకాశం జిల్లా, ఫోన్ : 9848044909,

ప్రజాశక్తి
గురువారం 18 మే 2023

సంపూర్ణ గృహ హక్కు ఎండమావేనా?

ఒటిఎస్ హక్కు పత్రాలు ఇచ్చేదెన్నడో? ● రూ.10 వేలు చెల్లించినా లేని జవాబుదారీతనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిన సంపూర్ణ గృహ నిర్మాణం హక్కు పథకం ఎండమావేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం పేరుతో గతంలో నిర్మించుకున్న కాలనీ ఇల్లు, ఇళ్ల స్థలాలు సర్వ హక్కులకై వన్ టైం సెటిల్‌మెంట్ (ఒటిఎస్)ను తెరపైకి తెచ్చింది. అయినా చాలా మందికి నేటికీ కాలనీ ఇళ్లపై సంపూర్ణ హక్కులు అందక హక్కుల కోసం ఎదురుచూస్తున్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో గతంలో నిర్మించుకున్న కాలనీ ఇళ్లకు సర్వహక్కులు అందజేస్తామని ఓటిఎస్ పేరుతో లబ్ధిదారుల నుంచి రూ.10 వేల చొప్పున ప్రభుత్వం కట్టించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పెద్దఎత్తున విమర్శలు రేగాయి. నిర్మించుకున్న గృహాలపై రుణాల మాఫీతో పాటు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి హక్కు పత్రాలు అందజేస్తామని చెప్పారు. నేటికీ కొన్ని గ్రామాలలో హక్కు పత్రాలు అందక రుణాలు మాఫీ కాక, కొత్త రుణాలు

మంజూరు కాక అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ఓటిఎస్ చెల్లించినట్లయితే 22ఎ నిబంధనలు కూడా తొలగిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

యర్రగొండపాలెం మండలంలో..

యర్రగొండపాలెం మండలంలో ఓటిఎస్ విధానం అమలు చేసే నాటికి 5,534 మంది లబ్ధిదారులు గృహాల నిర్మాణాలు చేసుకున్నారు. వీటిపై రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారుల అనుమతితో 4,218 మంది లబ్ధిదారులు హక్కులు కలిగి ఉన్నారు. 1,233 మంది లబ్ధిదారులు హక్కు పత్రాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఓటిఎస్ విధానానికి పది వేల రూపాయలు చొప్పున చెల్లించారు. నేటికీ మండలంలో అన్ని గ్రామాలకు సంబంధించి సుమారు 380 మంది లబ్ధిదారులకు సంబంధించి వివిధ కారణాలతో అధికారుల నుంచి అనుమతి రాలేదు. దీంతో హక్కు పత్రాలు అందలేదు. వివిధ అవసరాలకు బ్యాంకు రుణాలు అందుతాయనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటీఎస్ పేరుతో డబ్బులు చెల్లించామని, నేటికీ హక్కు పత్రాలు అందక అట్టుకు ముక్కకు చెందని చందంగా తయారైందని పలువురు లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి హక్కు పత్రాలు అందజేయాలని ఆయా గ్రామాల లబ్ధిదారులు కోరుతున్నారు.

దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు: ఎస్ఐ

ప్రజాశక్తి-చిన్నగంజాం

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ కె సురేష్

దొంగతనాలు జరగకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్కరూ కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ కె సురేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం బుధవారం మండలం లోని రుద్రమాంబపురంలో ప్రజలతో దేవాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పని మీద వేరే ఊరికి వెళ్లేటప్పుడు తమ ఇళ్లల్లో ఉన్న విలువైన బంగారం, డబ్బులను బ్యాంకు లాకర్లో గాని, తమకు నమ్మకస్తుల అయినా వారి దగ్గర పెట్టుకొని వెళ్లాలన్నారు. సమాచారాన్ని స్థానిక సచివాలయంలోని మహిళా పోలీసుకు తెలపాలన్నారు. ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి, ఆరు బయట పడుకునే వాళ్లు విలువైన బంగారం కలిగి ఉండకూడదన్నారు. అదేవిధంగా తమ ఇంటికి తాళాలు వేసుకోవాలని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తమ గ్రామాల్లో తిరుగుతున్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసరమైన సందర్భాల్లో 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న దేవాలయాలు, చర్చిలు, మసీదులు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ పోలీస్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవాతత్పరుడు మధుసూదనరావు

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన రావిపాటి మధుసూదనరావు(60) జీవితాంతం సేవా కార్యక్రమాలు చేస్తూ.. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. నేడు ఆయన పెద్దకర్మను కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారు. రావిపాటి వెంకటసుబ్బయ్య, కమలమ్మ దంపతుల కుమారుడు మదుసూధనరావు. వెంకట సుబ్బయ్య చోడవరం గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గణాచారిగా ఉండేవాడు. ఆయన తర్వాత ఆ బాధ్యతలను మధుసూదనరావుకు అప్పగించారు. చిన్నప్పటి నుంచి మధుసూదనరావుకు పేదలకు సేవ చేయటం అంటే ఎంతో ఇష్టం. తనకు ఉన్న దానిలో పేదలను ఆర్థిక సాయం చేస్తూ ఉండేవాడు. 2014లో టిడిపి తరపున చోడవరం ఎంపిటిసిగా గెలుపొంది.. కొండపి మండల వైస్ ఎంపిపిగా బాధ్యతలు చేపట్టారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చోడవరం గ్రామాన్ని టిడిపి కంచుకోటగా మార్చారు. ఈయన సేవలను గుర్తించి టిడిపి అధిష్టానం ఈయనకు రాష్ట్ర వాణిజ్య విభాగం నిర్వహణ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించింది. రావిపాటి మధుసూదన్‌రావు ఈ నెల 4వ తేదీన అర్ధరాత్రి గుండెపోటుతో చోడవరంలో మృతిచెందారు. గురువారం చోడవరంలో మధుసూదన రావు పెద్దకర్మ నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య సుజాత, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులిద్దరూ అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్నారు.

తక్కువ ఫీజుతో బంగారు భవితకు బాటలు

రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ విద్యాబోధన

ప్రజాశక్తి-రేపల్లె

గ్రామాల్లో ప్రచారం చేస్తున్న కళాశాల సిబ్బంది

పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు స్థానిక రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతి తక్కువ ఫీజుకు చేరి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ పి సుధాకరరావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మార్చి 2023 ఇంటర్మీడియట్ ఫలితాల్లో మా కళాశాల సాధారణ విద్యార్థి కె అనిల్ అసాధారణ స్థాయిలో 984/1000 మార్కులతో ఎంపిసి గ్రూపులో చరిత్ర సృష్టించారన్నారు. ఈ విద్యార్థికి అంతర్జాతీయ ప్రతిష్ట కలిగిన విఐటి అమరావతిలో ఉచిత ప్రవేశం లభించినట్లు చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో చదివిన వారికి మాత్రమే ఇటువంటి సౌకర్యం ఉందన్నారు. తమ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, వృత్తి విద్యా కోర్సుల్లో ఎంఅండ్ఎటి, ఇఇటి ఉన్నాయి. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు 16.05.23 నుంచి కోరుతున్నామన్నారు. అందరు విద్యార్థులకు జగన్న అమ్మఒడి పథకం ద్వారా రూ.15,000 వస్తాయన్నారు. ఉచిత పుస్తకాలు, గ్రామీణ ప్రాంతాల వారికి రైలు, బస్సు సౌకర్యాలు ఉన్నాయి. మైనారిటీలకు ప్రత్యేక స్కాలర్‌షిప్ ఉంది. చదువులో వెనకబడిన వారికి ప్రత్యేక శిక్షణ. ప్రతిరోజూ సాయం సమయాన 4 నుంచి 5.30 గంటల వరకు స్టడీ అవర్ ఉటుంది. ఉచిత మినరల్ వాటర్ సౌకర్యం కలదు. నిష్ణాతులైన అధ్యాపకులచే కెరీర్ గైడెన్స్, ప్రముఖ మోటివేటర్స్‌తో శిక్షణ తరగతులు ఉన్నాయి. యూనిట్, క్వార్టర్లీ, అర్ధ సంవత్సర, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడును. సైన్స్ ఒకేషల్ కోర్సుల్లో పూర్తి సామర్థ్యం కలిగిన లాబ్స్ కలవు. ఎంపిసి గ్రూప్‌లో 60 శాతం సాధించిన విద్యార్థులందరికీ ప్రముఖ హెచ్‌సిఎల్ కంపెనీలో ఉద్యోగాలు, ఒకేషనల్ కోర్సులు చేసిన వారికి అప్రెంటీస్, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. అంకితభావం, అనుభవం కలిగి నిష్ణాతులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యబోధన ఉంది. ఈ కళాశాలలో చేరిన వారందరికీ విద్యతో పాటు వినయం, విధేయత, సౌశీల్యత, నైతిక విలువలు, మానవత్వపు విలువలతో కూడిన విద్య నేర్పుతామని ప్రిన్సిపాల్ పి సుధాకరరావు విలేకరులకు వివరించారు.

రెజ్లర్ల ఆందోళనకు జెవివి నేత సంఘీభావం

రెజ్లర్ల ఆందోళనలో పాల్గొన్న గంగయ్య

ప్రజాశక్తి-పిసిపల్లి: ఢిల్లీలో రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా పిసిపల్లి మండల జెవివి నాయకులు కరణం గంగయ్య సంఘీభావం తెలిపారు. తమపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్లు జంతర్ మంతర్ వద్ద కొన్ని రోజులుగా ఆందోళన చేపట్టారు. బుధవారం జెవివి నాయకులు గంగయ్య ఆందోళనలో పాల్గొని.. సంఘీభావం ప్రకటించారు.

రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న డాక్టర్ ధీరజ్‌బాబు

బీపీ రోగులు వైద్యుల సలహాలతో రక్తపోటును అదుపులో ఉంచుకోవాలని ప్రముఖ బిపి, షుగర్ స్పెషలిస్ట్, జనరల్ మరియు ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్‌బాబు సూచించారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బీపీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధీరజ్‌బాబు మాట్లాడుతూ రక్తపోటుని నియంత్రించకుంటే గుండె జబ్బులు, మెదడు జబ్బులకు దారి తీస్తాయని తెలిపారు. అనంతరం ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతకుమారి, డాక్టర్ చాపల వంశీకష్ణ మాట్లాడుతూ బిపి, షుగర్ పేషెంట్లకు ప్రతి నెలా మొదటి గురువారం తమ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. బిపి, షుగర్ పేషంట్లను ఉచితంగా చూసి, ఈసిజి, గుండె పరీక్ష, తినక ముందు తిన్న తరువాత షుగరు పరీక్ష, పాదాల నరాల పరీక్షలను ఉచితంగా చేస్తున్నామని వివరించారు. ఈ సదవకాశాన్ని ప్రకాశం జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ జనరల్ అండ్ లేపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సున్నపు విజయ్ కుమార్, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ నాగిడి కుమార్‌వర్మ, డెంటల్ సర్జన్ డాక్టర్ నందలూరు సరయు, ఫిజియో థెరపీ వైద్య నిపుణులు డాక్టర్ పొక్కినగారి ఏడుకొండలు పాల్గొన్నారు.

విద్యుత్ షాకుతో రైతు మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని నిప్పట్లపాడుకు చెందిన జంద్రాజుపల్లి కోటయ్య(43) విద్యుత్ షాకుతో మృతి చెందాడు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. కోటయ్య బుధవారం ఉదయం 9గంటల సమయంలో తన పత్తి చేనుకు నీరు పెట్టడానికి వెళ్లాడు. ఆ సమయంలో విద్యుత్ తీగ తెగి నీళ్లలో పడి ఉండడాన్ని కోటయ్య గమనించకుండా మోటారుకు స్విచ్ వేసే సమయంలో విద్యుత్ షాకు తగిలి మోచేతికి, పొట్టకు గాయాలయ్యాయి. కోటయ్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు. కోటయ్య భార్య అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేర ఎస్ఐ జి రామిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్య చేసుకోబోయిన యువకుడిని కాపాడిన తీసుకొస్తున్న ఎస్ఐ రామకృష్ణ

ఆత్మహత్యకు యువకుడి యత్నం

కాపాడిన ఎస్ఐ

ప్రజాశక్తి-దరిశి

మండలంలోని కొర్లమడుగు ఎస్‌సి కాలనీకి చెందిన అమలబోలు మల్లిఖార్జున అనే యువకుడు తన తండ్రికి, తన స్నేహితుడు అంజిరెడ్డికి తాను ఆత్మహత్య చేసుకుంటానని ఫోన్ ద్వారా చెప్పగా దరిశి ఎస్ఐ రామకృష్ణకు స్నేహితుడు అంజిరెడ్డి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ రామకృష్ణ స్పందించి ఐటి కోర్ సాయంతో లొకేషన్ ద్వారా కనుక్కొని యువకుని ప్రాణాలు కాపాడి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పలువురు గ్రామస్తులు ఎస్ఐ రామకృష్ణను అభినందించారు.

ఈకేవైసీ నమోదు చేయించుకోండి

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలో ఈ కేవైసీలో నమోదు కాని రైతులు వెంటనే తమకు అందుబాటులో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. ఈ కేవైసీలో రైతు పేరు నమోదు కానట్లయితే పీఎం కిసాన్ నగదు తమ బ్యాంకు ఖాతాలో జమ పడవన్నారు. 859 మంది రైతులు తమ పేర్లను నమోదు చేయించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. రైతులు ఇప్పటికైనా వెంటనే ఆర్‌బికేలను సంప్రదించాలని ఆమె కోరారు.

వేసవిలో కూలీలు జాగ్రత్తలు పాటించాలి

సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య

ప్రజాశక్తి-రేపల్లె

పనులు చేస్తున్న కూలీలు

ఉపాధి కూలీలు వేసవిలో ఎండల్లో పనిచేసేటప్పుడు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని చెన్నుపల్లి వారిపాలెం సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య సూచించారు. మండలంలోని చెన్నుపల్లివారి పాలెంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో ఉపాధి పనులను సర్పంచ్ మంగళవారం పర్యవేక్షించారు. వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధి హామీ పనులు చేసేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కొలతల ప్రకారం కూలి అందజేయాలని అధికారులకు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో 35 మంది ఎంపిక

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో దివిస్ లేబరేటరీస్ ఆఫ్ క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపస్ సెలక్షన్లకు 60 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. దివిస్ లేబరేటరీస్ నుంచి హెచ్‌ఆర్ విచ్చేశారని తెలిపారు. హెచ్‌ఆర్ మాట్లాడుతూ దివిస్ లేబరేటరీస్‌లోని ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగులకు కల్పించే సౌకర్యాలను తెలిపారు. కళాశాలలో జరిగిన మొదటి రౌండ్ ఎంపికలో 35 మంది ఎంపిక కాగా వీరికి తరువాత ఆన్‌లైన్లో ఇంటర్వ్యూలను నిర్వహించి తుది ఎంపికలను ఖరారు చేస్తారని తెలిపారు. ఈ క్యాంపస్ సెలక్షన్లకు ఎంపికైన విద్యార్థులకు అర్హతను బట్టి సంవత్సరం రూ.2.40 లక్షల నుంచి రూ.2.88 లక్షల వార్షిక వేతనం, ఇతర సౌకర్యాలను దివిస్ లేబరేటరీస్ అందజేస్తారని కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎన్ పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

వీధిలో పారుతున్న మురుగునీరు

సజ్జాపురంలోని వీధిలో మురుగునీరు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని సజ్జాపురం గ్రామంలోని యాదవుల బజార్ మురుగు నీటితో నిండి ఉంది. బజారు వెంట సైడ్ డ్రైయిన్స్ పూడికతో నిండి ఉండడంతో, ఇండ్లలోని మురుగు నీరంతా బజార్లో ప్రవహిస్తోంది. అటుగా వెళుతున్నవారు దుర్వాసన భరించలేక ముక్కులు మూసుకోవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సచివాలయం ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు. అలాగే పాతమాగులూరు గ్రామం ఎస్సీ కాలనీలో కూడా వీధుల వెంట డ్రైనేజీ పూడికతో నిండి ఉండి వీధుల వెంట దుర్వాసన వెదజల్లుతోంది. దీనివల్ల డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే పంచాయతీ అధికారులు డ్రైనేజీని మెరుగుపరచాలని ఎంపీపీ ఎనుబర్ల ఎలమంద డిమాండ్ చేశారు. అలాగే ఎలాంటి పారిశుధ్య పనులు చేయకుండానే, సర్పంచి, గ్రామ కార్యదర్శి కుమ్మక్కై బిల్లులు మంజూరు చేయించుకుంటున్నారని ఎంపీపీ ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టి డ్రైనేజీలను శుభ్రపరచాలని ఆయన కోరారు.

విజ్ఞాన శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకుని మరింత పరిజ్ఞానం పెంపొందించుకోవాలని నిజాంపట్నం శాఖ గ్రంథాలయ అధికారి ఎన్ విజయలక్ష్మి తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంలో బుధవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలకు సెలవులు రావడంతో ఎక్కువ మంది విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలవుతున్నారని, అలా కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు పంపించాలని సూచించారు. ప్రతి విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆమె సూచించారు.

గ్రంథాలయంలో బాలలు

జగనన్న చేయూత

డబ్బులు ఇప్పించాలని మొర

ప్రజాశక్తి-పంగులూరు

జగనన్న చేయూత ద్వారా తమకు వచ్చిన డబ్బులను వెంటనే ఇచ్చేటట్లు చూడాలని, కోటపాడు గ్రామ డ్వాక్రా మహిళలు కోరారు. ఇంటి స్థలాలకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పేరుతో, అధికారులు ఓటిఎస్ కింద డబ్బు చెల్లించని డ్వాక్రా మహిళల చేయూత డబ్బులు కోటపాడు డ్వాక్రా మహిళల ఎకౌంట్లో వేయకుండా, ఆపిన విషయం ప్రజాశక్తి పాఠకులకు తెలిసిందే. ఈ విషయమై ఐదు డాక్రా గ్రూపుల మహిళలు బుధవారం పంగులూరులోని, వెలుగు కార్యాలయానికి వచ్చి ఏపిఎం జ్యోతి ప్రసాద్ ను అడిగారు. తమకు తెలియకుండానే వివోఏ ఓటిఎస్ డబ్బులు చెల్లించానని, తాను చెల్లించిన డబ్బులను తిరిగి ఇచ్చేవరకు చేయూతకు సంబంధించిన డబ్బులను మీ అకౌంట్లో వేయనని చెబుతుందని అన్నారు. మా స్థలాలు ప్రభుత్వం ఇచ్చినవి కాదని, మా తాతల, తండ్రుల నుంచి రైతులు దగ్గర స్థలాలు కొనుక్కొని ఇల్లు నిర్మించుకున్నామని తెలిపారు. కూలినాలి చేసుకొని బతికే తమకు ఓటిఎస్ వద్దని అప్పుడే చెప్పామని, అయితే వివోఏ తమ మాట వినకుండా తమ పేరుతో ఓటీఎస్ కట్టానని చెబుతున్నారన్నారు. గత సంవత్సర కాలం నుంచి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలకు వేలిముద్ర వేయించుకోవడంలేదని, ఇప్పుడు చేయూత డబ్బులు అకౌంట్లో వేయలేదని అన్నారు. ఈ విషయమై ఏపీఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ.. వివోఏ ఎస్తేరమ్మ మీరంతా డబ్బులు ఇస్తారని నమ్మకంతో తన సొంత డబ్బులను 54 వేల రూపాయలు ఓటీఎస్ కింద చెల్లించిందని, మీరంతా సానుకూలంగా స్పందించాలని అన్నారు. తాము వద్దన్నా ఆమె ఓటీఎస్ కట్టిందని, ఓటిఎస్ కట్టిన విషయం కూడా తమకు తెలియదని డ్వాక్రా మహిళలకు తెలిపారు. తాము ఓటిఎస్ డబ్బులు చెల్లించలేమని డ్వాక్రా మహిళలు గంగవరపు రమాదేవి, ముట్లూరి మస్తానమ్మ, గొల్లపూడి నాగమ్మ, గంగవరపు సలోమి, గొల్లపూడి సమాధానం, కలపాల తిరుపతమ్మ, పాలపర్తి నాగమ్మ తెలిపారు.

ఏపిఎంతో మాట్లాడుతున్న కోటపాడు గ్రామ డ్వాక్రా మహిళలు

బలవంతపు ఓటీఎస్ తగదు

- సిపిఎం జిల్లా నాయకుడు, రాయిని వినోద్ బాబు

బలవంతపు ఓటీఎస్ తగదని సిపిఎం బాపట్ల జిల్లా నాయకుడు రాయినీ వినోద్ బాబు అన్నారు. కోటపాడు దళిత కాలనీలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు కాదని, అవి తాత ముత్తాతల కాలం నాడు రైతులు దగ్గర భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారని, అలాంటిది సొంత భూములకు ఓటీఎస్ చెల్లించమని వేధించటం సరైనది కాదన్నారు. ఉన్నతాధికారులు తమ ఆధికారాన్ని చాటుకునేందుకు, కింది స్థాయి ఉద్యోగులపై ఒత్తిడి తీసుకొచ్చి బలవంతంగా పేదలపై ఓటీఎస్‌ను అమలు చేశారని, ఇది సరైనది కాదని అన్నారు. ఓటీఎస్ డబ్బుల పేరుతో జగనన్న చేయూత పథకం కింద వచ్చిన డబ్బులను ఆపటం దారుణమన్నారు. చట్టంలో లేని విషయాలను పేదలపై రుద్దే ప్రయత్నం చేయరాదని, ప్రజల నుంచి ప్రతిఘటన ఎదురవుతుందని వినోద్ బాబు అన్నారు. ఇప్పటికైనా చేయూత డబ్బులను డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ చేయాలని, భవిష్యత్తులో కూడా వారిని ఇబ్బంది పెట్టకూడదని వినోద్‌బాబు అన్నారు.

బోయపాటి వెర్రెమ్మకు నివాళి అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు రమాదేవి

సిపిఎం సానుభూతిపరురాలు

బోయపాటి వెర్రెమ్మకు నివాళి

ప్రజాశక్తి-కొల్లూరు

సిపిఎం సానుభూతిపరురాలు, కొల్లూరు మండలం కిష్కిందపాలెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బిఎల్‌కె ప్రసాద్ తల్లి బోయపాటి వెర్రెమ్మ(100) అనారోగ్యంతో మంగళవారం మతి చెందిన విషయం తెలిసిందే. పలువురు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. కమ్యూనిస్టు పార్టీ అంటే ఆమె చాలా ఇష్టపడేవారు. వెర్రెమ్మ మతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు డి రమాదేవి మతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, సిపిఎం జిల్లా నాయకులు కృష్ణ మోహన్, సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ మణిలాల్, సిపిఎం అమృతలూరు మండల కార్యదర్శి అగస్టీన్, కొల్లూరు మండల కార్యదర్శి తోడేటి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు, జి సుధాకర్, రామస్వామి నాగమల్లేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు, ఎం సత్యనారాయణ, సిపిఐ జిల్లా నాయకులు రామాంజనేయులు, సిపిఐ నాయకులు బాలాజీ, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, సిపిఎం కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. కిష్కిందపాలెంలోని వారి పొలంలో అంత్యక్రియలు నిర్వహించారు.

సెమీఫైనల్‌కు చేరుకున్న తిరుపతి-మలినేని జట్లు

ప్రజాశక్తి-పర్చూరు

సాయంత్రం జరిగిన మ్యాచ్‌లో గుంటూరు మలినేని వర్సెస్ ఎస్ఎంకెఎస్ ఢిల్లీ జట్ల మధ్య సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గుంటూరు మలినేని జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. గుంటూరు మలినేని టీం బ్యాటింగ్ 18.1 ఓవర్లలో 96 పరుగులకి ఆల్ ఔట్ అయింది. సుజిత్ 20 పరుగులు తీసి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ కైవసం చేసుకున్నాడు. తిరుపతి జట్టు 15.4 ఓవర్లలో మొత్తం వికెట్లను కోల్పోయింది.

వేసవి ఎండల దృష్ట్యా జాగ్రత్తలు తప్పనిసరి

డాక్టర్ శ్రీనివాస నాయక్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

భానుడి భగభగల వలన ఎండలు 40 డిగ్రీలు దాటిన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆయుర్వేద సీనియర్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పుష్కలంగా నీరు తాగాలి. అధిక చక్కెర ఉన్న పదార్థాలు తినరాదు. మద్య పానం చేయరాదు. ఉదయం 11 గంటల నుంచి మూడు గంటల వరకు తీవ్రమైన ఉష్ణోగ్రతలు ఉంటాయి కాబట్టి ఆ సమయంలో రోడ్లపైన తిరగరాదన్నారు. సాయంకాలంలో మాత్రమే ఇంటి నుంచి బయటకు రావలెను. బయటకు వెళ్లే సమయంలో నల్లని కళ్లజోడు ఉపయోగించాలి. అవి కూడా యువి ప్రొజెక్టెడ్ అద్దాలు కలిగి ఉండాలి. లేనిపక్షంలో అంధత్వం వస్తుంది. తలపై టోపీ లేదా గొడుగు తప్పనిసరిగా ఉపయోగించాలి. రంగురంగుల దుస్తుల కంటే తెల్లని వస్త్రధారణ శ్రేష్టమైనది. కాటన్ దుస్తులుఉపయోగించడం మంచిది. సలాడ్లు, పండ్లు, కూరగాయలు అధికంగా ఉపయోగించాలి. నాన్ వెజ్ ఐటమ్స్ కేవలం రాత్రి పూట భోజనంలో ఉపయోగించవచ్చు. నాన్ వెజ్ పగటిపూట తినకుండా ఉండటం మంచిది. పెరుగు, పెద్ద ఉల్లిపాయలు ఎంత అధికంగా వాడితే అంత మంచిది. బయటికి వెళ్లినప్పుడు మజ్జిగ బాటిల్స్‌లో తీసుకెళ్లడం మంచిది. సుగంధి వాటర్, సబ్జాలు, మజ్జిగలో గానీ, నీటిలో గానీ వేసుకుని తాగటం మంచిది. వడదెబ్బ నివారణలో బెల్లం పానకం చాలా మంచిది. ఆరు బయట నీడలో కూర్చున్నా వడదెబ్బ తగులుతుంది. కావున వెలుతురు తక్కువగా ఉన్న గదుల్లో ఉండాలి. ఫ్యాన్, కూలర్ వంటి శరీర ఉష్ణోగ్రత తగ్గించే ఉపకరణాల సహాయం తీసుకోవాలి. ఎక్కువసార్లు చన్నీటితో స్నానం చేయడం మంచిది. ఫ్రిజ్‌లో నీరు కంటే కుండలో నీరు ఆరోగ్యకరంగా ఉంటుంది. శీతల పానీయాలు శరీరంలో ఆమ్లత్వాన్ని పెంచుతాయి. కావున మజ్జిగ, చెరుకు రసం, కొబ్బరి నీరు తాగుట ఆరోగ్యానికి మంచిది. బైక్‌పై వెళ్లేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. స్త్రీలు స్కార్ఫ్, క్యాప్ బయటకు వెళ్లేటప్పుడు ఉపయోగిస్తూ ఉండటం మంచిది.

గౌరవ వందన స్వీకరిస్తున్న బాపట్ల డిఎస్పి

సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-సంతమాగులూరు

పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసుగా మెలగాలని బాపట్ల డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం నాడు ఆయన సంతమాగులు పోలీస్ స్టేషన్‌ను మొట్టమొదటిగా సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్, ఎస్ఐ శివకుమార్, సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు రికార్డ్స్, సిబ్బంది నడవడికను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది అందరూ ఐకమత్యంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పశువుల మేత భూమిని కాపాడాలి

- అక్రమ పట్టాలు రద్దు చేయాలి
- సిపిఎం, జిఎంపిఎస్ నాయకుల డిమాండ్

పశువుల బీడు భూములను పరిశీలిస్తున్న సిపిఎం, జిఎంపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

కొనకొనమిట్ల మండలం కాట్రగుంట పంచాయతీ పరిధిలో పశువుల మేత భూమిలో అక్రమ పట్టాలు, ఆన్ లైన్‌పై విచారించి తగిన చర్యలు తీసుకొని పశువుల మేత భూమిని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మేకలు పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట తిరుపతిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రమేష్ జిల్లా అధికారులను కోరారు. కాట్రగుంట, ఓబుల్ రెడ్డి పల్లి, వెంగళపల్లి గ్రామస్తులతో కలసి ఆక్రమణకు గురైన భూమిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల మేత భూమి ఆక్రమణలపై నాలుగు సంవత్సరాలుగా పంచాయితీ పరిధిలోని ఆరు గ్రామాలు ప్రజలు పోరాడున్నట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు స్పందించక పోవడం దారుణమన్నారు. దీనిపై విచారణ జరిపిన తహశీల్దారు ఎఫ్ఎల్ఆర్ రికార్డుల ప్రకారం 199, 200/1, 200/2, 202 సర్వే నెంబర్లలోని భూమి పశువుల మేత భూమి అని, ఎవరికి పట్టాలు ఇవ్వలేదని నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. మే 1న మార్కాపురం ప్రత్యేక స్పందనలో పశువుల మేత భూమిలో అక్రమ పట్టాలు, ఆన్ లైన్ ను రద్దు చేయాలని, అక్రమంగా పట్టాలు, ఆన్ లైన్ చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గతంలో ఆరు గ్రామాల ప్రజలు కొనకనమిట్ల తహశీల్దారు కార్యాలయాన్ని గొర్రెలతో ముట్టడించినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ పట్టాలను రద్దు చేయాలన్నారు. లేకుంటే పోరాటాన్ని ఉధతం చేస్తామన్నారు.

నిబంధనలు పాటించని..

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

ఆర్ఐఒకు ఎస్ఎఫ్ఐ వినతి

ఆర్ఐఒకు వినతి పత్రం అందజేస్తున్న వినోద్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆర్ఐఒ ఎ.సైమన్ విక్టర్‌ను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ కోరారు. ఈ మేరకు ఆర్ఐఒను బుధవారం కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదన్నారు. వేసవిలో సైతం క్లాసులు ప్రారంభించారన్నారు. మొదటి సంవత్సరం అడ్మిషన్లను ప్రభుత్వం ప్రకటించిన తేదీల్లోనే నిర్వహించాలని చెబుతున్నా, ఈపాటికి మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులు ప్రారంభించారన్నారు. దీంతో ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు పట్ల ఉన్న అభిప్రాయం ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. పుట్టగొడుగుల్లా కొత్త కొత్త విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయని, అడ్రస్ ఒకచోట కాలేజీ మరోచోట ఏర్పాటు చేసి అడ్మిషన్లను ప్రారం భిస్తున్నారన్నారు. అకాడమీల పేరుతో సరికొత్త దోపిడీకి పాల్పడుతున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఇలాంటి విద్యాసంస్థలకు అడ్డుకట్ట వేయాలన్నారు. గుర్తింపు లేని విద్యా సంస్థల పేర్లను ప్రకటించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, ఒంగోలు నగర అధ్యక్షుడు శశాంత్ ఉన్నారు.

ఆరేళ్ల తర్వాత ప్రభుత్వ ఉద్యోగం

ఉద్యోగ ఉత్తర్వులు అందజేస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్ :

ఎస్సి,ఎస్టి హత్య కేసులో ఆరేళ్ల తర్వాత మంద పుష్పకు ప్రభుత్వ ఉద్యోగం మంజూరైంది. అందుకోసం దళిత సంఘం నేత నీలం నాగేంద్రరరావు కృషి చేశారు. తాళ్ళూరు మండలం బొద్దికూరపాడుకి చెందిన మంద సామ్యేలు బేల్దారి పనులు కోసం హైదరాబాద్ వెళ్ళాడు. గుప్త నిధుల ముఠాకు రూ. 50 వేల రూపాయలు ఇచ్చాడు. గుప్త నిధులలో దొరక్క పోవడంతో ముఠా సభ్యులు 2017 సామ్యేలును హత్య చేశారు అనుమానాస్పద మతిగా నమోదైన కేసును హత్య కేసుగా మార్చూ ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టం ద్వారా సామ్యేలు భార్య పుష్పకు రూ.8 లక్షల పాతికవేల రూపాయలు పరిహారం ఇప్పించారు. 2020లో మంద పుష్పకు ఒంగోలు ఐటిఐ కాలేజ్ లోవాటర్ క్యారియర్ ఉద్యోగం ఇప్పించారు. ఉద్యోగం వచ్చిన తర్వాత పుష్ప పదో తరగతి మార్క్ లిస్ట్ చూపించటంతో అటెండర్ ఉద్యోగం ఇవ్వాలని అప్పటి కలెక్టర్ భాస్కర్ కు విజ్ఞప్తి చేశారు. కరోనా, డిఆర్ఒ బదిలీలతో పుష్ప ఉద్యోగం ఫైల్ ఆగింది. దీంతో నీల ఎస్సీ, ఎస్టీ చట్టం నిబంధనలు, ముద్దాడ రవిచంద్ర , బుడితి రాజశేఖర్ క్లారిఫికేషన్ కలెక్టర్‌కు వివరించారు. ఎట్టకేలకు కలెక్టర్ దినేష్ కుమార్ కోపరేటివ్ శాఖలో అటెండర్‌గా ఉద్యోగం మంజూరుచేశారు బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సి,ఎస్టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా పుష్పకు ఉద్యోగ ఉత్తర్వులు అందజేశారు.

వధూవరులకు ప్రముఖుల ఆశీర్వాదం

వధూవరులను ఆశీర్వదిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

వధూవరులను ఆశీర్వదిస్తున్న జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి ఒంగోలు బ్రాంచి మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు–అంజమ్మల కుమార్తె రజిత, మనోజ్‌కుమార్‌ల వివాహ రిసెప్షన్ వేడుకలు ప్రకాశం జిల్లా,ముండ్లమూరు మండలం, వేంపాడు గ్రామంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, సిజిఎం అచ్యుతరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు వైవి, జాలా అంజయ్య, వై.సిద్ధయ్య, జిల్లా కార్యదర్శి హనీఫ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రజాశక్తి- ముండ్లమూరు

ఎమ్మెల్యే కందులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

మాజీ ఎమ్మెల్యే కందులకు ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి-మార్కాపురం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని యశోద వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హైదరాబాద్‌లోని యశోద వైద్యశాలలో కందుల నారాయణరెడ్డిని బుధవారం పరామర్శించారు. త్వరగా కోలుకుంటావని ధైర్యం చెప్పారు. కందులను పరామర్శించిన వారిలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామచర్ల సత్య, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిడిపి నాయకులు అనగాని సత్యప్రసాద్, బీదా రవిచంద్ర తదితరులు ఉన్నారు. **పొదిలి :**రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పొదిలి పట్టణానికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ గౌస్ బాషా బుధవారం పరామర్శించారు.

అభికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

రాచర్ల మండలం జెపిచెరువు గ్రామ సమీపంలో వెలసియున్న శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో రూ.6 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివద్ధి పనులపై గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, అటవీశాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో ఆలయ ఆవరణలో ఇంజినీరింగ్ అధికారులు తయారు చేసిన మ్యాప్ ఆధారంగా పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి ,అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు, అటవీశాఖ,ఆలయ సిబ్బంది,ఇంజినీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి - సంతనూతలపాడు రూరల్.

ఉపాధి కూలీలకు రోజువారీ కనీస వేతనం రూ. 272 వచ్చేలా పనులు కల్పించాలని ఏపీడీ వెంకటస్వామి సిబ్బంది ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ వెంకటస్వామి మాట్లాడుతూ అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. రోజువారీ కూలీ రూ.272 వచ్చే విధంగా మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ వాసంతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరులో గుడిపూడి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ దాసరి రాజారావు బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల సౌకర్యార్థం సిఎస్‌సి ఇంటర్నెట్ అధినేత కిరణ్ తన సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, విశ్లేషకులు నూతలపాటి శివనారాయణ, చుండి నవీన్, జడ భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో మార్కాపురం డివిజన్ మాస్టర్ ట్రైనర్ లలితమ్మ ఆధ్వర్యంలో నవ ధాన్యాల సాగు-నేల తల్లి బాగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదుగురు రైతుల పొలాల్లో సామూహికంగా సీడ్ బాల్స్ చేసి పొలంలో విత్తనాలను వెదజల్లారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. సంవత్సరం పొడుగునా భూమిని ఖాళీగా ఉంచకుండా రైతులందరూ పచ్చని పైరును కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ మాస్టర్ ట్రైనర్ లలితమ్మ, మహిళా సంఘాల రైతులు, పెద్దారవీడు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-కొండపి

ప్రతి విద్యార్థి పుస్తకాల విలువ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని గ్రంథపాలకుడు కోటేశ్వరరావు తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థుల చేత కథలు చెప్పించడం, చదివించడం, చేతిరాత పోటీలు, డ్రైలాగ్స్ పోటీలు, వివిధ ఆట పోటీలు నిర్వహించారు. చిన్నారులకు పుస్తక విశిష్టత గురించి గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు వివరించారు.

మద్దిపాడు : నేటి ప్రపంచంలో విద్యార్థులు ఆంగ్ల భాషను తప్పనిసరిగా నేర్చుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయుడు బి. వెంకటేశ్వర్లు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆంగ్లం చదవడం సులభపద్ధతిలో నేర్పించారు. అనంతరం వారికి అర్థమైన రీతిలో ఇంగ్లీష్ పదాలు నేర్పారు. కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు వసుంధరా దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెంగయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-పామూరు

మండల పరిధిలోని తూర్పుకోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు పచ్చావ వెంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. వైద్యశాలలో చికిత్స పొంది స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. అందులో భాగంగా కనిగిరి ఎఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి బుధవారం వెంగయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండలోని కందుకూరు రోడ్డు వద్ద ఉన్న బచ్చు యుగంధర్ యాదవ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు బ్రాంచ్‌ని తహశీల్దారు సిహెచ్.ఉషా బుధవారం ప్రారంభించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రకాశం జిల్లా క్లస్టర్ హెడ్ గిరిధర్ మాట్లాడుతూ ప్రకటిం చారు. జిల్లాలో 13వ బ్రాంచి శింగరాయకొండ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్న సేవింగ్ నుంచి రూ. 100 కోట్లు వరకు రుణాలు ఇచ్చేందుకు ఈ బ్రాంచి సిద్ధంగా ఉందన్నారు. ట్రాన్స్‌పోర్ట్స్, అగ్రికల్చర్, బంగారపు రుణాలు, గూడెం వ్యాపార అభివృద్ధికి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచి సిబ్బంది, కొత్తూరి శ్రీ రంగనాయకులు, పొత్తూరి విజయ్ కుమార్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కోటపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతన ఒప్పంద చర్చలు విఫలం

సమ్మెను జయప్రదం చేయాలని బైకు ర్యాలీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పలకల పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పాత వేతన అగ్రిమెంట్ ముగిసింది. నూతన వేతన ఒప్పంద అగ్రిమెంట్ కోసం డిజైన్ స్లేట్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో యాజమాన్యం, కార్మికుల మధ్య బుధవారం నిర్వహించిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో తాము గురువారం నుంచి సమ్మె లోకి వెళ తున్నట్లు కార్మికులు ప్రకటించారు. కార్మికులకు కూలి రేట్లను పెంచాలని యజమానుల మొండి వైఖరి విడనాలని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద కార్మికులు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలతో యజమానులు ఇస్తున్న కూలీ రేట్లతో కార్మికుల కుటుంబాల గడవడం సాధ్యం కాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కూలీలను పెంచాలని యజమానులకు నోటీసు ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యజమానులు మొండి వైఖరిగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దీంతో కార్మికులు సమ్మెలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. డిజైన్ స్లేట్ పరిశ్రమలో ఉన్న అన్ని రకాల కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గ బలాన్ని యజమానులకుచాటి చెప్పాలని, యజమానులు మొండి పట్టుదలకు వెళ్లకుండా కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వెంటనే చర్చలకు పిలవాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిజైన్ స్లేట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి.రూబెన్, ఎం.బాల శేషయ్య, టి.రాములు, ప్రకాశం, ఆదిరెడ్డి, అశోక్, కోటయ్య, పుల్లయ్య, జొన్న మస్తాన్, జి.విక్టర్, శ్రీను, రవి,అంజి, మాబు,వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

బైకు ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కెపి. నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నాయుడుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకు పాలన నిమిత్తం సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపల్లి సర్పంచి మోడీ అరుణ, ఎంపిపి పోరెడ్డి అరుణ, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, మార్కాపురం సబ్ డివిజన్ ఎడిఎ రమాదేవి, ఎఎ దేవిరెడ్డి శ్రీనివాసులు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, విఎఎ పావనేశ్వరి పాల్గొన్నారు.

యంత్ర పరికరాలు పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

వ్యవసాయాన్నే నమ్ముకుని జీవించే రైతుల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం విలువైన యంత్ర పరికరాలను సబ్సిడీపై అందజేస్తుందని ఒంగోలు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రమేష్ బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని మర్లపాడు రైతు భరోసా కేంద్రానికి వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా మంజూరైన యంత్ర పరికరాలను వ్యవసాయాధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీతో జాన్ డియర్ ట్రాక్టర్ తో పాటు రెండు వరిగడ్డి చుట్టు యంత్రాలు మంజూరైనట్లు తెలిపారు. వీటి పూర్తి విలువ రూ.14.82 లక్షలు కాగా 50 శాతం సబ్సిడీ పోను రూ.5.93 లక్షలతో రైతులకు మంజూరు చేసినట్లు తెలిపారు. వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా వచ్చిన పరికరాలను రైతులు తమ అవసరాలకు వినియోగించుకుంటూ ఆర్‌బికె పరిధిలోని రైతులకు తక్కువ ధరతో అద్దెకు ఇవ్వాలన్నారు. దీన్ని రైతు గ్రూపు తీర్మానం రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఆర్‌బికె అనుమతి లేకుండా ఇతర గ్రామాలకు యంత్ర పరికరాలను తీసుకెళ్లరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ స్వర్ణలత, వ్యవసాయ విస్తరణాధికారి ఎం. వెంకటేశ్వర్లు, మర్లపాడు విఎఎ శ్రీనివాసరెడ్డి, రైతులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

యంత్ర పరికరాలతో వ్యవసాయాధికారులు

తహశీల్దారు వినపత్రం అందజేస్తున్న బాధితులు

అక్రమ ఆన్‌లైన్‌పై తహశీల్దారుకు ఫిర్యాదు

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ హుస్సేన్‌కు సంబంధించిన భూమిని విఆర్ఎ షేక్ నాసర్‌వలి అక్రమంగా తమ బంధువుల పేరిట ఆన్‌లైన్ చేయించుకున్నారని ఆగ్ర హిస్తూ బాధిత రైతు కుమారుడు షేక్ నబి రసూల్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ వేణుగోపాల్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాసర్ వలి మాట్లాడుతూ తమ భూమికి సంబంధించి ఆధారాలు ఉన్నప్పటికీ విఆర్ఎ తమ బంధువుల పేరుతో అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నాడని ఆరోపించాడు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఆన్‌లైన్‌ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. తహశీల్దారుకు వినతి పత్రం అందజేసిన వారిలో రైతు సంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, ఎస్‌కె. నబీరసూల్, ఎం.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఆముదాలపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి రైతు భరోసా కేంద్రాలు, వైద్యం కోసం విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చిరపల్లి శ్రీనివాసులు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, కొత్తపులి బ్రహ్మారెడ్డి, గూడూరి వినోద్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంబవరపు నారాయణ రెడ్డి, కోదండ రామిరెడ్డి పాల్గొన్నారు.

గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

మద్దిపాడు : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని గుండ్లాపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆంజనేయులు, పారిశ్రామిక వేత్త లింగా రామకష్ణ రెడ్డి, ఎంపిటిసి పద్మకుమారి, బెడవాడ రాము తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిబిరం.. విజ్ఞాన మార్గం

గ్రంథాలయాల్లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కొండపి

గ్రంథాలయాల వైపు చిన్నారులను ఆకర్షించేందుకు అధికారులు వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు విజ్ఞానం, వినోదం పంచేందుకు గ్రంథాలయ శాఖ ఓ అడుగు ముందుకు వేసింది. మే 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు చిన్నారులకు వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో పుస్తక పఠనం, ప్రతిభా పోటీలను నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందచేస్తారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన కొండపి గ్రంథాలయంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులకు తనదైన శైలిలో మెలకువలు, సూచనలు, సలహాలిచ్చేందుకు ఉపాధ్యాయులు సైతం పుస్తక నిక్షిప్త కేంద్రాలకు హాజరవుతున్నారు. కొండపిలో తహశీల్దారు కార్యాలయంలో విజ్ఞాన భాండాగారం ఉంది. వేసవి కాలంలో విద్యార్థులు ఆరుబయట తిరగకుండా నీడపట్టున ఉంటూ ఒక పక్క ఎండల నుంచి ఉపశమనం పొందుతూ మరోపక్క విజ్ఞానం సముపార్జించుకునే విధంగా సర్కారు ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసింది. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే వివిధ పుస్తకాలను చదివిస్తారు. దీనికి సంబంధించి ప్రత్యేక పుస్తకాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు చదివిన పుస్తకాలపై పోటీలను నిర్వహిస్తారు. కథలు చెప్పడం, నేర్పిస్తారు. ప్రతి వారం శిక్షణపై సమీక్ష నిర్వహించడం, విద్యార్థులకు పోటీలు పెట్టడం, గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తారు.

గ్రంథాలయంలో పాటలు పాడుతున్న చిన్నారులు

విద్యార్థులకు శిక్షణ ఇలా..

అయిదు నుంచి 15 ఏళ్ల విద్యార్థులకు ఉచిత శిక్షణా కార్యక్రమాలను గ్రంథాలయాల్లో ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి 8.30 గంటల వరకు కథలు చదివించడం, 8.30 నుంచి 10.00 గంటల వరకు పుక్తక పఠనం, 10.10 నుంచి 10.30 గంటల వరకు పుస్తక సమీక్ష, 10.30 నుంచి 11.00 గంటల వరకు కథలు చెప్పడం, 11.00 గంటల నుంచి 12.00 వరకు ఆంగ్లభాషలో సంభాషించడం, చిత్రలేఖనం, పెయింటింగ్, సంగీతం, నాట్యం, డ్రామా, ఉపన్యసించడం వంటి అంశాలపై శిక్షణ ఇస్తారు.

పిల్లల్లో పుస్తక పఠనాసక్తిని పెంచాలి

విదేశాల్లో పుస్తకాలకు ప్రాధాన్యం ఇస్తారు. పలుదేశాల్లో విద్యార్థులను విజ్ఞాన భాండాగారాలకు పంపించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారు. గొప్పవారి జీవత చరిత్రలను చదవడం, కథలు చదివి జీవితానికి అన్వయించి చెప్పడంలో విదేశీ పాఠశాలలు ముందున్నాయి. విద్యార్థులను వేసవి కాలంలో సరదాగా తిరగండని తల్లిదండ్రులు వదిలేయకుండా గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేయాలి. విద్యార్థులకు ఆసక్తి ఉన్న పుస్తకాలతో పాటు విజ్ఞానం అందించే విధంగా ఉండే పుస్తకాలను చదివేలా తల్లిదండ్రులు సూచించాలి. తమ పిల్లలు స్నేహితులు ఇంటికి వచ్చినప్పుడు ఒక మంచి పుస్తకం ఇచ్చి చదివించాలి. పిల్లల్లో పుస్తక పఠనాసక్తిని పెంచేలా తల్లిదండ్రులు వేసవిలో చొరవ తీసుకోవాలి.

నిష్ణాతుల సహకారం

విద్యార్థులకు బోధించేందుకు వివిధ అంశాలలో ఆసక్తి గల కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సేవలను వినియోగించుకుంటున్నారు. గ్రంథాలయాలకు వచ్చిన విద్యార్థులకు వీరిచే ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. వారం వారం విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులను అందించేందుకు విరాళంగా దాతల సహకారం కోరుతున్నారు. తమ తమ పూర్వీకుల జ్ఞాపకార్థంగా అందచేయవచ్చని ప్రభుత్వం సూచిస్తోంది.

వేసవి శిబిరం లక్ష్యాలు

–వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడటం
–పిల్లల్లో పఠనాసక్తి , విజ్ఞాన వికాసం అభివృద్ధి చేయటం
– విద్యార్థులను గ్రంథాలయాలకు పరిచయడం చేయటం
– గ్రంథాలయాల్లో చదివిన పుస్తకాలపై సమీక్ష
– గెలుపొందిన విద్యార్థులకు జూన్ 11వ తేదీన బహుమతులు ప్రదానం



విజ్ఞాన భాండాగారంలోని పుస్తకాలు

పుస్తకాలే నేస్తాలవ్వాలి

వేసవి శిబిరానికి వస్తున్న చిన్నారులకు పుస్తకాన్ని నేస్తంలా చేస్తున్నారు. చిన్నారులను ఆకట్టుకునే బాలభారతం, బాలమిత్ర, బుజ్జాయి, బొమ్మరిల్లు, చంద్రప్రభ మాస పత్రికలను అందుబాటులో ఉంచుతున్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని అందుకునేందుకు విజ్ఞాన పుస్తకాలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రను తెలుసుకునే పుస్తకాలు ఉన్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యమంటారు పెద్దలు. దీనిని సంరక్షించుకునే అలవాటు చిన్న వయసు నుంచే అందిపుచ్చుకోవాలి. ఇందుకోసం ఆరోగ్య చిట్కాలు, సంపూర్ణ ఆరోగ్యం వంటి పుస్తకాలు ఉన్నాయి.

పుస్తక నిక్షిప్త కేంద్రాలపై ఆసక్తి: కోటేశ్వరరావు, గ్రంథాలయాధికారి, కొండపి

గ్రంథాలయాలపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. దీని వల్ల పిల్లలకు ఎంతో ఉపయోగం ఉంటుంది. శిక్షణ ఇచ్చిన తరువాత వీరికి ప్రతిభా పోటీలను నిర్వహిస్తాం. వారికి ప్రోత్సాహక బహుమతులను కూడా అందిస్తాం. విద్యార్థులు ఈ ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

శిక్షణకు వెళ్తున్నా: పి నాగవిన్యాస, 7వ తరగతి

విజ్ఞాన భాండాగారంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలకు వెళుతున్నాను. ఇలాంటి కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు. నీడపట్టున ఉంటూ విజ్ఞానం అందించే పుస్తకాల పఠనం చేస్తున్నారు. ఈ శిక్షణా శిబిరంపై విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు.

పుస్తకాలను చదువుతున్నా: వై భువన, 8వ తరగతి

గ్రంథాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో ఆంగ్ల భాషలో సంభాషణపై ఆసక్తి చూపిస్తున్నాను. అలానే వివిధ రకాలైన కథలు, విజ్ఞానం అందించే పుస్తకాలను చదువుతున్నారు. క్రమం తప్పకుండా రోజూ గ్రంథాలయానికి వెళతాను.

చాలా కథల పుస్తకాలు ఉన్నాయి: పి వరుణ్‌సాయి, 9వ తరగతి

గ్రంథాలయాల్లో మంచి కథలు పుస్తకాలు చాల ఉన్నాయి. ఆ కథల పుస్తకాలలో నీతివంతమైన కథలు, రాజుల కథలు, తెనాలి రామకృష్ణుడుకు సంబంధించిన కథలు చాలా ఉన్నాయి. వాటిని చదువుతుంటే ఇంకా చదవాలనిపించే విధంగా ఉన్నాయి. ప్రతి రోజూ వెళ్లి గ్రంథాలయంలో ఉన్న కథలు పుస్తకాలు చదువుతున్నా.

పేదలకు చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

అభాగ్యులను ఆదుకున్న ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా నిజాంపట్నంలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానవత్వంతో మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. నిరాదరణకు గురై నిస్సహాయ స్థితిలో ఉన్న ఆపన్నులను అక్కున చేర్చుకున్నారు. తనను కలిసేందుకు ఎదురుచూస్తున్న అభాగ్యులను ప్రత్యేకంగా హెలిప్యాడ్ ప్రాంగణంలోకి పిలిపించుకుని, వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. చమర్చిన కళ్లతో సాయం కోరుతూ వచ్చిన బాధితులు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తి చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి ఆవేదనతో వెలిబుచ్చారు. వారి భుజం తట్టి ఓదారుస్తూ నేనున్నానని కొండంత భరోసా ఇచ్చారు. వీరి సమస్యలను ఆలకించిన ముఖ్యమంత్రి తక్షణసాయంగా ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు, అవసరమైన వైద్య సేవలు సత్వరమే ఆరుగురికి అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆయన ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ప్రత్యేకంగా అభాగ్యుల వద్దకు వెళ్లి వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తానే స్వయంగా నమోదు చేసుకుని, ప్రభుత్వపరంగా అన్ని ప్రయోజనాలు కల్పించారు. అభాగ్యులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హామీలను తక్షణమే అమలు చేస్తూ నిరుపేదలైన ఆరుగురికి ఆర్థిక సాయం చెక్కులను బుధవారం స్థానిక కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అందజేశారు. తదుపరి ఆర్థిక సాయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి వివరాలు పంపుతామని ఆయన తెలిపారు. మీరంతా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారిని కె లక్ష్మీ శివజ్యోతి, కలెక్టరేట్ ఏవో సుశీల పాల్గొన్నారు.

పాలేరు నదిలో ఇసుక పరిశీలిస్తున్న సెబ్ అధికారులు

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో హెచ్చరిక

ప్రజాశక్తి-జరుగుమల్లి

పాలేరు నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సెబ్ అధికారులు హెచ్చరించారు. మండలంలోని పైడిపాడు గ్రామం వెంబడి వున్న పాలేరు నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేర జాయింట్ డైరెక్టరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో మహేశ్వరరావు ఆదేశాల మేర పాలేరు నదిలో ఇసుక అక్రమ తవ్వకాలను బుధవారం పరిశీలించారు. ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణ జరిపి భారీగా జరిమానా విధించే ప్రతిపాదనలపై అధికారులకు పంపించారు. ఎవరైనా పాలేరు నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై భారీగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పాలేరు నదిలో ఇసుక అక్రమ తరలింపు పరిశీలించిన వారిలో ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆవులయ్య, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎం సుధీర్‌బాబు, సిఐ జెడి టీమ్ వంశీధర్, సెబ్ ఎస్ఐ దయాకర్, విజిలెన్స్ స్కాడ్ ఏడి దినేష్‌బాబు పాల్గొన్నారు.

రసాభాసగా మండల సమావేశం

- ఎంపీపీ భర్త తీరుపై మండిపడ్డ సభ్యులు
- పరిధి దాటవద్దని హెచ్చరిక

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ప్రతి సమావేశంలో సంతకాల చేయించుకొని సొంతంగా తీర్మానాలు తయారు చేసుకొని ఎంపీపీ పోరెడ్డి అరుణ ద్వారా ఆమె భర్త చెంచిరెడ్డి లక్షల్లో నిధులు డ్రా చేస్తున్నారని అధికార పార్టీ చెందిన ఎంపీటీసీ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పోరెడ్డిఅరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ నిధులు లేకుండా పరిపాలన ఏవిధంగా చేయాలని ఎంపీపీని, ఇన్‌ఛార్జి ఎంపీడీవోను నిలదీశారు. కనీసం వీధిదీపాలు కూడా వేయించలేకపోతున్నామని వాపోయారు. ప్రతి సమావేశంలో సంతకాల చేయించుకొని సొంతంగా తీర్మానాలు తయారు చేసుకొని ఎంపీపీ పోరెడ్డి అరుణ ద్వారా ఆమె భర్త చెంచిరెడ్డి లక్షల్లో నిధులు డ్రా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీగా భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కోటి రూపాయల నిధులు స్వాహా చేశారని

ఎంపీపీ పోరెడ్డి అరుణను నిలదీస్తున్న ఎంపీటీసీ సభ్యులు

ఎంపీటీసీ సభ్యులు ఆరోపించటంతో వివరణ ఇచ్చేందుకు ఎంపీపీ అరుణ భర్త చెంచిరెడ్డి సమావేశపు హాలులోకి రాగా ఒక్కసారిగా సభ్యులందరూ 'నీకేం సంబంధం? నువ్వు ఎవరు సమావేశానికి రావటానికి' అంటూ ప్రశ్నించడంతో అక్కడి నుంచి ఆయన వెనుదిరిగారు. పరిధి దాటి ఎంపీపీ భర్త ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఎంపీపీ ఒక్కరికి రూ.60 లక్షలు నిధులు, ఎంపీటీసీలకు ఒక్కొక్కరికి రూ.60 వేల నిధులు ఏంటి వ్యత్యాసం అని ఎంపిటిసిలు నిలదీశారు. ఎంపీటీసీలు సమస్య గురించి మాట్లాడేందుకు ఎంపీపీ కార్యాలయానికి ఎప్పుడు వచ్చినా ఆమె అందుబాటులో ఉండరని, ఆమె భర్త కార్యాలయంలో ఉండి పనులు చక్కదిద్దుతున్నారని, ఇది ఎక్కడి న్యాయం అంటూ ప్రశ్నించారు. సమావేశానికి సంబంధించిన రిజిస్టర్‌లో సంతకాలు పెట్టే సమయం వచ్చేసరికి మా సంతకాలు కూడా మీరే పెట్టుకోండి అంటూ గజ్జలకొండ, భూపతిపల్లె, పెద్దయాచవరం, చింతకుంట ఎంపిటిసిలు సభ్యులు సమావేశం నుంచి వాక్ అవుట్ చేసి వెళ్లిపోయారు. అనంతరం వివిధ శాఖల చెందిన అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో నరసింహులు, జడ్‌పిటిసి సభ్యులు నారు బాపన్‌రెడ్డి, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఎంఈవో బి రాందాస్ నాయక్, ఎఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, ఆర్ రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార భరోసాపై

ఎమ్మెల్యే వ్యాఖ్యలు అర్ధరహితం

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి-నిజాంపట్నం

మత్స్యకార భరోసాలో అవినీతి జరిగిందని శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ వ్యాఖ్యానించడం అర్ధరహితమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. బుధవారం నిజాంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది మత్యకార భరోసాలో అవకతవకలకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయటం జరిగిందన్నారు. విషయం తెలుసుకోకుండా టిడిపి ఎమ్మెల్యే మాట్లాడటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. తమ పార్టీలో ఎవరైనా తప్పు చేసిన వెంటనే చర్యలు ఉంటాయన్నారు. అంతేకానీ తప్పు చేసిన వారిని వెనకేసుకొచ్చి అన్యాయం జరిగిన వారికి ఆదుకోకపోవడం తమ పార్టీ లక్షణం కాదన్నారు. మత్స్యకార భరోసాలో అవకతవకలు జరిగాయని తమ దష్టికి రాగానే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇటీవల రేపల్లె 14వ వార్డు కౌన్సిలర్ ను టిడిపి కి చెందిన రౌడీ మూకలు అతి దారుణంగా హత్య చేస్తే దానిపై ఒక ఎమ్మెల్యేగా మీరు స్పందించకపోవటం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం నిజాంపట్నంలో పెట్టడంపై ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ చేసిన కామెంట్స్‌పై మోపిదేవి మాట్లాడారు. ఎక్కడ సమావేశం పెట్టాలో, ఎప్పుడు పెట్టాలో అనే విషయం ప్రభుత్వానికి సంబంధించిన విషయమని, ఎవరో చెప్తే వినాల్సిన అవసరం తమకు లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు జడ్పిటిసి నర్రసుబ్బయ్య, ఎంపిటిసి నాజర్ ఖాన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి

మండలాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

ఎంపీపీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ వెంకటరెడ్డి

ప్రజాశక్తి-దరిశి

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి.. మండలాభివృద్ధికి తోడ్పడాలని ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి కోరారు. బుధవారం తాళ్లూరు మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం హాలులో జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో ఎంపిటిసిలు, సర్పంచులు చెప్పిన సమస్యలను అధికారులు పరిష్కరించాలని కోరారు. జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, అధికారులు వాటిని గ్రామాలలో లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హెూమియో వైద్యులు శిరీష ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేసవి హెూమియో కిట్లు, మాత్రలు పంపిణీ చేశారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరావు, తహశీల్దారు రామ్మోహన్‌రావు, వైస్ ఎంపిపి ప్రియాంక, ఎంఇఒ సుబ్బయ్య, సిడిపిఒ భారతి, ఎఇలు బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, వివిధశాఖ అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

హోమియో మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నేడు 'చేనేత' రౌండ్‌టేబుల్ సమావేశం

చీరాల చేరుకున్న వివిధ జిల్లాల చేనేత ప్రతినిధులు

ప్రజాశక్తి-చీరాల

ఈ నెల 18న చీరాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి చేనేత రౌండ్ టేబుల్ సమావేశానికి చీరాల చేనేత సంఘాల ప్రతినిధులు సర్వం సిద్ధం చేసినట్లు వత్తి సంఘాల కన్వీనర్, సిఐటియు నాయకులు పి.కొండయ్య, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం నాయకులు శీలం వెంకటేశ్వర్లు, ఏపీ చేనేత కార్మిక సంఘం, ఏఐటియుసి నాయకులు మేడా వెంకటరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు చీరాల ప్రాంతంలోని సంఘాల పౌరులకు, సొసైటీల ప్రతినిధులకు, మాస్టర్ వీవర్లకు, చేనేత వస్త్ర వ్యాపారులకు ఆహ్వానాలు అందించారన్నారు. చేనేత వత్తిపై జీఎస్టీ రద్దు చేయాలని, 11 రకాల చేనేత రిజర్వేషన్‌కు రక్షణ కల్పించాలని, పేరుకుపోయిన చేనేత ఉత్పత్తుల నిల్వలు కొనుగోలు చేయాలని, యారం రంగులు రసాయనాలపై సబ్సిడీలు కొనసాగించాలని తదితర చేనేత సమస్యలపై జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని చేనేత సంఘాల ప్రతినిధులు కోరారు. సదస్సులో చేనేత రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది వైకె, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జాతీయ అధ్యక్షులు మల్లికార్జున (కడప), మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధా కృష్ణయ్య, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సంఘాల నాయకులు పిల్లలమర్రి బాలకష్ణ, పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మోహన్‌రావు, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలూరు రుసింగప్ప, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్, మాస్టర్ వీవర్ల ప్రతినిధులు, చేనేత వస్త్ర వ్యాపారుల ప్రతినిధులు పాల్గొననున్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల

సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

- బాధితులకు పరిహారం ఇచ్చేలా చర్యలు - అధికారులకు మంత్రి సురేష్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి సామాజికవర్గాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. స్థానిక ప్రకాశం భవనంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం బుధవారం కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. జిల్లా ఎస్.సి, ఎస్.టి.లు ఎదుర్కొంటున్న సమస్యలు, అట్రాసిటీ చట్టం ప్రకారం నమోదైన కేసుల స్థితిగతులు, బాధితులకు పరిహారం, తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.సి. అట్రాసిటీ చట్టంలో నమోదైన కేసులలో దోషులకు త్వరగా శిక్ష పడేలా పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని మంత్రి సురేష్ సూచించారు. ఎస్.సి, ఎస్.టి.లలో ఆత్మస్థైర్యం పెంచేలా పోలీసులు వ్యవహరించాలన్నారు. ఎఫ్ఐఆర్‌ను పూర్తి వివరాలతో సమగ్రంగా నమోదు చేయాలని, బాధితులకు సత్వరమే ఉపశమనం కలిగేలా పరిహారాన్ని అందించడంపై మరింత దష్టి పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఎస్.సి., ఎస్.టి.ల ఆత్మాభిమానం దెబ్బతినకుండా గౌరవంగా జీవించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. జిల్లా యంత్రాంగం కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని, కేసుల నమోదు, బాధితులకు పరిహార పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్, ఎస్‌పిలకు సూచించారు. ఎస్.సి., ఎస్.టి.ల స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూడాలని, ఈ సామాజికవర్గాలకు శ్మశాన స్థలాలు కేటాయించడంపైనా జిల్లా రెవిన్యూ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ చట్టంలో నమోదైన కేసులలో దోషులకు శిక్ష పడేలా దర్యాప్తులో దష్టి సారించాల్సిన న్యాయపరమైన అంశాలపై పోలీసులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్‌పికి సూచించారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ చట్టంలో నమోదైన కేసులలో గత ఏడాది అక్టోబర్ 1 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 30 మధ్య నమోదైన 75 కేసులలో 224 మంది బాధితులకు రూ.1.70 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్.టి. సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇందుకోసమే నియోజకవర్గాల వారీగా ప్రత్యేక స్పందన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి మండలంలో పౌర హక్కుల దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను కూడా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలలో స్థానికసమస్యలపై చర్చించి చేసిన తీర్మానాలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలుతీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ బాధితులకు సత్వర పరిహారం అందేలా ఎఫ్.ఐ.ఆర్. నమోదు ప్రక్రియలో అవలంబిస్తున్న విధానాలను వివరించారు. ఎస్.సి., ఎస్.టి. బాలికల మిస్సింగ్ కేసులపైనా ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్ఒ ఆర్.శ్రీలత, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, డిఇఒ పి. రమేష్, ఆర్.డబ్ల్యుఎస్. ఎస్ఈ మర్దన్ అలీ, హౌసింగ్ పీడీ పేరయ్య, డిపిఒ జివి నారాయణ రెడ్డి, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, ఆర్ అండ్ బి ఎస్ఇ ఎస్ఈ. విజయరత్నం, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, ఎస్.డి.సి. ఉమాదేవి, డిఎస్‌పిలు, విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పొట్లూరి లక్ష్మయ్య, పెరిక జయరావు, బొమ్మతోటి రమణమ్మ, గూడూరి వినోద్ కుమార్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానంతోనే విద్యను కొనసాగించాలి

జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ విజ్ఞానంతో విద్యను కొనసాగించాలని, తద్వారా మూఢనమ్మకాలను పాలద్రోలవచ్చని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు అన్నారు. విద్యార్థుల మేధస్సును పెంపొందిస్తూ శాస్త్రీయంగా వారి ఆలోచనలను మెరుగుపరిచేందుకు గత వారం రోజుల నుండి పట్టణంలోని స్థానిక కస్తూరిబా గాంధీ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న జెవివి వేసవి విజ్ఞాన వినోద శిక్షణ కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, రోటరీక్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు హాజరై మాట్లాడారు. మూఢనమ్మకాలు సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. మంత్రతంత్రాల పేరుతో అమాయకులు మోసపోతున్నారని చెప్పారు. ప్రజలను మోసం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం పలువురు జెవివి నాయకులు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణమే లక్ష్యంగా జనవిజ్ఞానవేదిక పనిచేస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుందన్నారు. ప్రజలందరూ మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ ఆలోచనలతో సమాజంలో ముందుకు సాగాలని కోరారు. అనంతరం డాక్టర్ బాబూరావు, జంజనం శ్రీనివాసరావులను జెవివి నాయకులు సన్మానించారు. జెవివి జిల్లా అధ్యక్షులు వైభాస్కరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బి.పిచ్చయ్య, కుర్రా శ్రీనివాసరావు, రజవర్ధన్, హేమంత్ కష్ణకుమార్, రంగారావు, శ్రీను, టీవీ జగన్నాథ, ప్రవీణ్, వలేటి భరత్ పాల్గొన్నారు.



బాబూరావును, జంజనంను సన్మానిస్తున్న జెవివి నాయకులు

బుక్ డిపాజిట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-పామూరు

మండలంలోని ఇనిమెర్ల పంచాయతీలో బుక్ డిపాజిట్ సెంటర్‌ను గ్రామ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థులు, యువజన యువకులు, ప్రజలు, మహిళలు అందుబాటులో ఉండే పత్రికలు, సాహిత్యాలను చదివి.. గ్రామ అభివద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మన గ్రామంలో ఇలాంటి సెంటర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మన పంచాయతీకి గ్రంథాలయం ఏర్పాటుకు కషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వెలుతుర్ల కాశిం పీరాను ఆయన అభినందించారు. ముందుగా గ్రామ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, కె.భాస్కర్‌ను గ్రంథాలయ నిర్వాహకులు వెలుతుర్ల కాశింపీరా సన్మానించారు. కార్యక్రమంలో సిద్ధమూర్తి మల్లికార్జునరెడ్డి, గాజులపల్లి కష్ణారెడ్డి, గ్రామ విఆర్ఒ తిరుపతయ్య, గోదా రమణారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.